# జనగాంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ







**– మత్తుపదార్థాల వ్యసన నివారణ కేంద్రం ఆధ్వర్యంలో ప్రజల్లో చైతన్యం**

**ఇది కద నిజం,జనగాం:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనగాం పట్టణంలో మత్తుపదార్థాల వ్యసన నివారణ మరియు పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. హెచ్ ఐ వి, ఎయిడ్స్ పై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు బాధితుల పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు, మహిళా అభివృద్ధి సంస్థ సభ్యులు, డిస్ట్రిక్ట్ డి-అడిక్షన్ సెంటర్ సంస్థ ప్రతినిధులు భారీగా పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు. ర్యాలీ జనగాం ప్రధాన వీధుల మీదుగా నిర్వహించబడింది. పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది "హెచ్ ఐ వి ఎయిడ్స్ గురించి తెలుసుకోండి భయపడకండి", "అవగాహనతోనే రక్షణ", "బాధితులకు తోడు నిలుద్దాం" వంటి నినాదాలతో ప్రజల్లో చైతన్యం సృష్టించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో WDS-DDAC అధ్యక్షుడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ "సమాజంలోని ప్రతి వ్యక్తి హెచ్ ఐ వి ఎయిడ్స్ పై సరైన అవగాహన కలిగి ఉండాలి అన్నారు. అపోహలు, భయాలు దూరమైతేనే బాధితులకు నిజమైన సహాయం అందుతుంది" అని పేర్కొన్నారు. అవగాహన లేకపోవడం వల్లే చాలామంది ఇప్పటికీ ఈ వ్యాధిని భయాందోళనలతో చూస్తున్నారని, అసలు ప్రమాదం తెలియకపోవడమేనని ఆయన స్పష్టం చేశారు. అదే కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ మాట్లాడుతూ, "హెచ్ ఐ వి బాధితుల సంరక్షణలో మానసిక ఆరోగ్యం అత్యంత ముఖ్యమైందన్నారు. పునరావాస కేంద్రాలు కేవలం చికిత్స మాత్రమే కాకుండా బాధితుల ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా పనిచేస్తున్నాయి" అని వివరించారు. పునరావాస కేంద్రాల పనితీరు, సేవలు, అందించే సౌకర్యాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ ర్యాలీకి WDS-DDAC సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజల్లో అవగాహన పెంచడంలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. జనగాం పట్టణంలో నిర్వహించిన ఈ ఎయిడ్స్ అవగాహన ర్యాలీ ప్రజలలో మంచి స్పందనను రాబట్టగా, హెచ్ ఐ వి ఎయిడ్స్ పై సరైన అవగాహన పెంపొందించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# కరీంనగర్‌లో ప్రపంచ ఎయిడ్స్ డే అవగాహన ర్యాలీ

**ఇది కద నిజం,**




ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ కలిసి జెండా ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ కలెక్టరేట్ రోడ్డులోని ఫిలిం భవన్ వరకు జరిగింది. ఫిలిం భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ మాట్లాడుతూ దేశంలో హెచ్ఐవి కేసులు తగ్గుముఖం పడుతున్నాయని తెలిపారు. హెచ్ఐవి పూర్తిగా నియంత్రణలోకి రావాలంటే ప్రజల్లో నిరంతర అవగాహన అవసరమని సూచించారు. వ్యాధి నిర్ధారణైన వారు ధైర్యంగా చికిత్సను కొనసాగించాలని పిలుపునిచ్చారు. పాల్గొన్న వారితో హెచ్ఐవిపై అపోహలను తొలగించే ప్రతిజ్ఞ చేయించారు. అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి సుధ మాట్లాడుతూ హెచ్ఐవి నివారణ టీకా అభివృద్ధి దశలో ఉందని, త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన పెంచుతూ ఉండాలని సూచించారు. తరువాత సేవలందించిన ఐసీటీసీ కౌన్సిలర్లకు ప్రశంసా పత్రాలు, ఉపన్యాస పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిటిసిఓ రవీందర్ రెడ్డి, ప్రోగ్రాం అధికారులు సాజిద, రాజగోపాల్ రావు, సన జవేరియా, డెమో రాజగోపాల్, డిపిఓ ఎన్‌హెచ్‌ఎం స్వామి, ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి నరేందర్, ఎన్జీవోలు, ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు, కౌన్సిలర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**ఇది కద నిజం, భానూర్:** పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని భానూర్ గ్రామం భక్తి శోభతో కళకళలాడింది. సాంప్రదాయోత్సాహంతో, వ్రతదీక్షతో ఉన్న దాదాపు 30 మందికి పైగా అయ్యప్ప స్వాములు సోమవారం శబరిమల యాత్రకు విశేషంగా బయలుదేరారు. గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, భక్తజనం పెద్ద సంఖ్యలో హాజరై స్వాములకు శుభాకాంక్షలు తెలుపుతూ, యాత్ర శుభకాంక్షల నడుమ వీడ్కోలు పలికారు. శివపార్వతుల ఆశీస్సులతో, "హరిహర సుతుడు" అయ్యప్పస్వామి కృప కోసం వ్రతదీక్షలో పాల్గొన్న స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడి కట్టే కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో





నిర్వహించబడింది. గురుస్వాముల మార్గదర్శకత్వంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక వాతావరణంలో ముంచెత్తింది. యాత్రకు బయలుదేరుతున్న స్వాములకు ముడుపులు చెల్లించేందుకు, తమ మనసులోని కోరికలు నెరవేరాలని కోరుకుంటూ భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి హారతులు ఇచ్చి, కానుకలు సమర్పించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాముల చుట్టూ రద్దీగా చేరి భక్తిప్రవాహాన్ని మరింతగా పెంచారు. తరువాత స్వాములు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో శబరిమల ప్రయాణాన్ని ప్రారంభించారు. మార్గమధ్యలో దేవాలయాలు, పవిత్రక్షేత్రాలలో ఆగుతూ, సాంప్రదాయంగా భజనలతో, శరణు ఘోషలతో యాత్ర కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భానూర్ అంతా యాత్రా శోభతో ఒక ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయింది. భక్తి, వైష్ణవ సంప్రదాయం, కులాలతీత ఐక్యతకు ప్రతీకగా నిలిచే అయ్యప్ప యాత్ర, ఈసారి కూడా భానూర్ గ్రామం నుండి ఘనంగా ప్రారంభమై, శబరిమలై అయ్యప్పస్వామి సన్నిధిలో విజయవంతంగా పూర్తి కావాలని అందరూ ఆకాంక్షించారు.

# కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం

**ఇది కద నిజం,**



కొండగట్టులో ఇటీవల జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను తక్షణమే ఆదుకోవాలని కోరుతూ, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మరియు చొప్పదండి శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మేడిపల్లి సత్యం ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.

అగ్ని ప్రమాదం వల్ల జరిగిన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వివరాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఈ దుర్ఘటనలో సర్వస్వం కోల్పోయి, తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందని వారు ముఖ్యమంత్రికి తెలిపారు.?వినతిపత్రంలో ప్రధానంగా కోరిన అంశాలు:

బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం: ప్రమాదంలో నష్టపోయిన కుటుంబాలకు సరిపడా పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలి. నిరాశ్రయులైన వారికి తాత్కాలిక పునరావాసం కల్పించి, శాశ్వత నివాస ఏర్పాట్లు చేయాలి. ?బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా, వారికి తగిన సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విజ్ఞప్తి చేశారు. ?వారి వినతిని సావధానంగా విన్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , ఈ విషయంపై వెంటనే అధికారులతో సమీక్షించి, బాధితులకు వీలైనంత త్వరగా సహాయక చర్యలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు

# పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత : పద్మారావు గౌడ్



**ఇది కద నిజం, సికింద్రాబాద్ :** నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తామని, విద్య, వైద్య రంగాలను పేదలకు చేరువలో నిలుపుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సితాఫలమండీ కి చెందిన కీర్తన, బౌద్ధనగర్ కు చెందిన వెన్ను సరళ తీవ్ర అస్వస్థతకు గురై ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయాన్ని ఆశ్రయించడంతో వారిని ఆదుకొనేందుకు, వైద్య సేవలకు వీలుగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సీ. పత్రాలను సమకూర్చి అందించారు. సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో వారికీ రూ.2 లక్షల చొప్పున ఎల్.ఓ. సీ. పత్రాలను స్థానిక నేతల సమక్షంలో అందించారు.

# శ్రీ సద్గురు మాణిక్య ప్రభు ఉత్సవము, 85 వ వార్షికోత్సవం

**ఇది కద నిజం, నవాబుపేట్:** శ్రీ సద్గురు మాణిక్య ప్రభు 85వ వార్షికోత్సవం ఈ సంవత్సరం వైభవంగా జరగనుంది. సర్వతోముఖ యాజులు శ్రీ బాల మార్తాండ మహారాజ్ గారి మార్గదర్శకత్వంలో ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించబడనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా సోమవారం 1-12-2025న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.





గురువారం 04-12-2025న శ్రీ సద్గురు మాణిక్య ప్రభుల 160వ ఆరాధన, 208వ జయంతి, నిండు జాతర సేవ, ఊరేగింపుతో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరగనున్న విశిష్ట కార్యక్రమాలకు ఉమెన్ తల పీఠాధిపతి శ్రీ వెంకట దాసార్యులు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అదే విధంగా శుక్రవారం 05-12-2025న శ్రీ ప్రభువుల సంగీత దర్బార్ ప్రత్యేకంగా భక్తులను అలరించనుంది. నిర్వాహకులు భక్తులందరిని ఉత్సవాలలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు.

# నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి సన్మానం చేసిన.. బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి.



**ఇది కద నిజం,**
రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండలం టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయినగోపి సోమవారం రోజు ఘనంగా సన్మానించారు. మండల ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా అబ్దుల్ రహీం, ప్రధాన కార్యదర్శిగా అరిగే రమేష్, సహాయ కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారిగా సిరిపురం అంజయ్య, లతోపాటు నూతన కార్యవర్గ సభ్యులు షబ్బీర్ , సంతోష్ చారి, సభ్యులు, గుడికాడ శ్రీకాంత్, భరత్ లను సన్మానించారు కార్యక్రమాన్ని రాజా గౌడ్ కాంప్లెక్స్ లో నిర్వహించారు. నూతన కార్యవర్గానికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షునితోపాటు, జిల్లా ఇంచార్జ్, పొన్నాల తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షులు కోడే రమేష్, మాజీ అధ్యక్షులు, గంట అశోక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, మైనార్టీ జిల్లామోర్చా అధ్యక్షుడు, వాజితు హుస్సేన్, సీనియర్ నాయకులు, పత్తి స్వామి, దేవసాని కృష్ణ, సత్యనారాయణ, ఎక్కాల దేవి చంద్రం, సర్వోత్తమ్, నరేష్, దేవేందర్ యాదవ్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు

# ఏసీబీ డీఎస్పీ ముసుగులో వసూళ్లు.. ప్రధాన నిందితుడు సహా ఐదుగురి అరెస్టు



ఏసీబీ డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడితో పాటు అతడికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. అరెస్టయిన నిందితుల నుంచి పోలీసులు ఐదు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు రాచంపల్లి మంగళ శ్రీను అలియాస్ వాసు(45)ని ఏపీలోని సత్యసాయి పుట్టపర్తి జిల్లా వేలమద్ది గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. మిగతావారు కర్ణాటకకు చెందినవారిగా గుర్తించారు. ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. "పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్.. ప్రభుత్వ శాఖల్లోని ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణకు దగ్గరలో ఉన్న ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని వారికి ఏసీబీ డీఎస్పీనంటూ ఫోన్ చేసేవాడు. 'మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయి, కేసు నమోదైంది. ఈ కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు ఇవ్వాల్సి ఉంటుంది' అని బెదిరించి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నాడు. మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టారు.

